# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శుక్రవారం 29 ఆగస్టు 2025 పేజీలు : 10



2

భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎవరూ బయటికి రావొద్దు


2

## తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై బిగ్ అప్‌డేట్

సెప్టెంబర్ 2వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల

### పంట నష్టం వివరాలు సేకరణ
# వేగంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా
### వర్షం వల్ల జిల్లాలో పంటలు నష్టం పై సమీక్ష



ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)

జిల్లాలో వర్షాలు వల్ల దెబ్బతి న్న పంటల వివరాలు వేగంగా సేకరించి నివేదిక సమర్పించా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.జిల్లా కలెక్టర్ రా జర్షి షా గురువారం కలెక్టరేట్ లోని తన కార్యాలయ చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా వ్యవసాయ శాఖ అధికారు లతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో వ్యవసాయం, ఉ ద్యానవన పంట నష్టాల గణ న, ఆయిల్ పామ్ సాగు, యూ రియా సరఫరా, పర్యవేక్షణ వంటి ముఖ్య అంశాలపై చర్చ జరిపారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ఫ్యాక్స్, హార్టికల్చర్, డీఎం...మిగతా 2లో

## గోదావరి కుర్రు ప్రాంతంలో చిక్కుకున్న బర్రెల కాపరిని కాపాడిన కలెక్టర్ అభిలాష అభినవ్

లక్ష్మణ చాంద, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)

మండలంలోని ముని పెల్లి కుర్రు ప్రాంతంలో గోదావరి ప్రవాహం వలన చిక్కుకున్న పశువుల కాపరి బానోత్ శంకర్ ను గురువారం రోజున ఎన్డీ ఆర్ ఎఫ్ బృందాలతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కాపాడారు. డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సూచనల మేరకు నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్ అక్కడ జరుగుతున్న సహాయక చర్యల పనులను ఎప్పటికప్పుడు శ్రీహరి రావుకు ఫోన్లో తెలపడంతో వారు కల ెక్టర్ తో మాట్లాడి సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచి ంచారు. ఎస్పి జానకి షర్మిల ఆదేశాలతో పోలీసు సిబ్బంది నిరంతరం ప్రవాహాన్ని పరిశీలిస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఎట్టకే లకు గొర్రెల కాపరిని సురక్షితంగా ఎన్డిఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి.



## గ్రామీణ రహదారుల దుస్థితి, యూరియా కొరత

12 లో..




### వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం
# అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 28 ప్రజా జ్యోతి:

వర్షపాతం కారణంగా వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం ప్రజా సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల గోదావరి నది తీరం, మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను ఆర్.ఐ. శిరీషతో కలిసి పరిశీలించారు. ...మిగతా 2లో



# తెలంగాణ పంచాయతీ ఎన్నికలపై బిగ్ అప్‌డేట్

## సెప్టెంబర్ 2వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)

తెలంగాణలో సెప్టెంబర్ 30వ తేదీలోపు పంచాయతీ ఎన్నిక లు నిర్వహించాలని, రాష్ట్ర హై కోర్టు ఇచ్చిన ఆదేశాలకు అను గుణంగా రాష్ట్ర ఎన్నికల సం ఘం ఎన్నికల నిర్వహణ ప్రక్రి యను ముమ్మరం చేసింది. వీ లైనంత త్వరగా పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని భావిస్తున్న ఎన్నికల సంఘం దానికి సంబంధించిన చర్యల ను చేపడుతోంది. ఇందులో భా గంగానే ఓటర్ జాబితా సవర ణకు సంబంధించిన షెడ్యూల్ రిలీజ్ చేసింది. రాష్ట్రంలోని అ న్ని గ్రామ పంచాయతీలకు ఎ న్నికలు నిర్వహించేందుకు పో లింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు సంబం ధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా వి డుదల చేసింది. జిల్లా పంచా యతీ అధికారులు వచ్చే నెల (సెప్టెంబర్) 2వ తేదీ నాటికి అ న్ని గ్రామ పంచాయతీల్లో ఫొ టో ఓటర్ల తుది జాబితాను సి ద్ధం చేయనున్నట్లు తాజాగా వి డుదల చేసిన ఉత్తర్వుల్లో రా ష్ట్ర ఎన్నికల సంఘం అధికారు లు వెల్లడించారు. ఈనెల 28వ తేదీన వార్డులు, పంచాయతీల వారీగా ఓటర్ లిస్ట్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ఈ నెల 29 వ తేదీన జిల్లా స్థాయిలో 30 వ తేదీన మండల స్థాయిలో అన్ని రాజకీ య పార్టీలతో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు సమావే శాన్ని నిర్వహించనున్నారు. ఇ క ఓటర్ జాబితాకు సంబంధిం చి ఈనెల 28వ తేదీ నుంచి 30వ తేదీ వరకు అభ్యంతరా లను స్వీకరించనున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత చివరగా సెప్టెంబర్ 2వ తేదీన ఓటర్ల తుది జాబితాను విడుద ల చేయనున్నట్లు ఎన్నికల సం ఘం తాజాగా స్పష్టం చేసింది. తెలంగాణలో సర్పంచుల పద వీకాలం 2024 జనవరి 31వ తేదీనే ముగిసింది. దీంతో గ్రా మాల్లో సర్పంచ్‌ల చెక్ పవర్ పోయి పంచాయతీ కార్యదర్శు ల ఆధ్వర్యంలో పాలన సాగు తోంది. అయితే గ్రామాల్లో స ర్పంచ్‌ల పదవీ కాలం ముగిసి ఒకటిన్నరేళ్లు పూర్తి అయినా పలు కారణాలతో ఎన్నికల ని ర్వహణ ముందుకు సాగలేదు. ఈ క్రమంలోనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హై కోర్టులో దాఖలైన పిటిషన్లను విచారించిన ధర్మాసనం జూన్ 25వ తేదీన తుది తీర్పును వె లువరించింది. 3 నెలల్లోగా గ్రా మ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని కీలక తీర్పు ను ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే వీలైనంత త్వరగా 30 రోజుల్లో వార్డుల విభజనను పూర్తి చే సి,ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం తోపాటు రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూ చించింది.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు ఎవరూ బయటికి రావొద్దు

## బీఆర్ఎస్ నాయకులు ప్రజల కు అందుబాటులో ఉండండి

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)

రాష్ట్రంలో కురుస్తున్న అత్యంత భారీ వర్షాల కారణంగా నెరడి గొండ మండలంలోని వాంకిడి వాగులను, చెక్ డ్యాం లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ రాష్ట్రంలో కురుస్తున్న అత్యంత భారీ వర్షాల కారణం గా బోథ్ నియోజకవర్గ ప్రజలెవ రూ కూడా బయటకు రావొద్ద ని, వాగు వంకలకై ఎవరు వెళ్ల వద్దని, అత్యవసరమైతే తప్ప బయట వెళ్ళొద్దని అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని బీఆర్ఎస్ నాయకులు ఈ సమయంలో ప్రజలకు అం దుబాటులో ఉండాలని వారికి ఎలాంటి సహాయం కావాలన్న అందించే విధంగా సిద్ధంగా ఉం డాలని సూచించారు.

## వరద ప్రాంతాల్లో పర్యటన







గురువారం కురిసిన భారీ వర్షా లకు నెరడిగొండ మండల కేం ద్రంలోని పలు కాలనీలు నీట మునిగిన విషయం తెలుసు కు న్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ ముంపు కాలనీల్లో పర్యటిం చారు. నీటిలో మునిగిన పలు ఇండ్లను పరిశీలించారు. బ్రిడ్జి లు, డ్రైనేజీలను పరిశీలించా రు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎం పీపీ రాథోడ్ సజన్, విడిసి చై ర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ స ర్పంచ్ పెంట రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, గులాబ్, సాబ్లే సంతోష్, శాదబ్, శ్రీధర్ రెడ్డి, రవి తదితరులు ఉన్నా రు.



# పంట నష్టం వివరాలు సేకరణ వేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మా ర్క్ ఫెడ్ అధికారులు , ఐ2లు పాల్గొన్నారు. పంట నష్టాల గ ణన ప్రక్రియను వేగవంతం చే యాలని, రైతులకు సమర్థవం తమైన మద్దతు అందించేందు కు తక్షణ చర్యలు తీసుకోవాల ని కలెక్టర్ ఆదేశించారు. ఈ సం దర్భంగా మండలాల వారిగా సర్వే ప్రక్రియ పై ఆరా తీశారు.

ఇప్పటివరకు ఎన్ని ఎకరాలు సర్వే చేశారు, ఇంకా ఎన్ని ఎక రాలు సర్వే చేయాలి, ఫార్మాట్, ఎక్స్ ఎల్ లో ఎంట్రీ చేయాల ని సూచించారు. సర్వే పూర్తి కా నీ మండలాల్లో వేగవంతం చే సి త్వరగా నివేదికలు సమర్పిం చాలని ఆదేశించారు. పూర్తి అ యిన మండలాల ఏఈఓ లను పూర్తి కాని మండలాల గ్రామా లకు పంపించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆన్నారు.ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహానికి రై తులకు అవగాహన కల్పించా ల్సిన అవసరాన్ని ఆయన ఆవ శ్యకంగా అభిప్రాయపడ్డారు. ఆ యిల్ ఫాం సాగు లక్ష్యాలను సాధించాలని, మండలాల వా రీగా ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలనీ ఆదేశించారు. యూ రియా, ఇతర ఎరువుల సరఫ రా పై పర్యవేక్షణ కఠినంగా ఉం డాలని, రైతులకు ఎలాంటి ఇ బ్బందులు లేకుండా అందుబా టులో ఉండేలా చర్యలు తీసు కోవాలని సూచించారు. వచ్చే నాలుగు వారాల పాటు అ త్యంత జాగ్రత్తలు పాటిస్తూ యూరియా పై ఎలాంటి లోటు పాట్లకు తావివ్వకుండా అందు బాటులో ఉండేలా చర్యలు తీ సుకోవాలని, అలాగే నానో యూరియా పై రైతులకు అవ గాహన కల్పిస్తూ దాని లాభాల గురించి వివరించాలని ఆన్నా రు. ఎమ్మార్ పి కంటే ఎక్కువ ధరలకు ఎవరైనా అమ్మినట్లు ఫిర్యాదుల వస్తే ఏఈఓ ల పై చర్యలు తీసుకోవడం జరుగు తుం దన్నారు. ఆగస్టు లో నిర్వ హించిన మాదిరిగానే సెప్టెంబర్ లో కూడా యూరియా స్టాక్ వివరాలు, ఈ పాస్ యంత్రా లు, ప్రతీ రోజూ ఓపినింగ్ బ్యా లెన్స్, యూరియా స్టాక్ వివరా లను 23 ఫ్యాక్స్ కేంద్రాలలో బో ర్డులు ఏర్పాటు చేసి డిస్ప్లే చే యాలనీ ఆదేశించారు. బిల్ బుక్ మెయింటేన్ చేయాలనీ, సిట్టింగ్ అధికారులు అందుబా టులో ఉండాలని, ఆయిల్ ఫాం నెలవారీ లక్ష్యాలను సా ధించాలని ఆన్నారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ సంబంధిత అధి కారులకు తగిన మార్గదర్శకా లను జారీ చేశారు. డిఏఓ శ్రీధర్ స్వామి, డిసిఓ మోహ న్, డిఎచ్ఎస్ వో, ఏవో లు, ఏ ఈ వో లు తదితరులు పాల్గొ న్నారు.



# వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితులు ఏర్పడనున్న దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు ఎవరు అటువైపుగా వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 08736-250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆసుపత్రికి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండలం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి వివరాలను ఎల్లంపల్లి డి.ఈ.ఎ.ఈ. లను అడిగి తెలుసుకున్నారు. వరద నీటి ఇన్ ఫ్లో అధికంగా ఉన్నందున అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. అత్యవసర చర్యల కొరకు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. ముల్కల్ల లోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యల పరిష్కారానికై పిడి ఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త జీబ్ (యాత్ర)

## విద్యార్థులు పోరుబాట విజయవంతం చేయాలి



ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)

విద్యారంగ సమస్యలను పరి ష్కరించాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్ యూ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జీపుయాత్ర నిర్వహిస్తున్నట్లు పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సాయి కుమా ర్ తెలిపారు.అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పిడిఎస్ యు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ అదిలాబాద్, ఉట్నూర్, ఇచ్చో డ, నేరడిగొండ బోథ్, జైనథ్, బేల, ఇంద్రవెల్లి, మండలాల్లో ఈ యాత్ర సాగుతుందని పేర్కొ న్నారు. ప్రభుత్వ స్కూల్లో, కళా శాలలో, గురుకు లాలో, హాస్ట ల్స్ లలో ఉన్న సమస్యల్ని పరి ష్కారం కోసం తెలంగాణ వి ద్యార్థి పోరుబాట అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నా మని, విద్యార్థులకు తెలియ జే శారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చే యాలని అదిలాబాద్ జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయా లని, ప్రభుత్వ పాఠశాలలు, గు రుకులల్లో స్వంత భవనాలు ని ర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురం అశోక్, నాయకులు రవీందర్, రాకేష్, తుకారం పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో ఘనంగా గణనాథుల మండపాలు



ఖానాపూర్ ఆగష్టు 28 (ప్రజా జ్యోతి )

ప్రతి ఏడు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఖానాపూర్ లో ఘనంగా గణనాథుల మండపాలు వేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బుధవారం సాయంత్రం నిలుపుకున్నారు నవరాత్రుల్లో రోజుకో విధంగా నైవేద్యాలతో పాటు భజనలు అన్నదానాలు ఆయా సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తారు ఈ సందర్భంగా ఖానాపూర్ లోని శ్రీరామ్నగర్ సాయి నగర్ అంబేద్కర్ నగర్ శివాజీ నగర్ శాంతినగర్ పద్మావతి నగర్ ఇంద్రనగర్ విద్యానగర్ సుభాష్ నగర్ రాజీవ్ నగర్ ఆర్యవైశ్య విశ్వబ్రాహ్మణ మున్నూరు కాపుసంఘాలతో పాటు బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ క్యాంపు కార్యాలయంలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు ఈ సందర్భంగా ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు మంత్ర రాజ్యం సురేష్ శెట్టి శ్యామోహన్రావు ఆయా మండపాలను సందర్శించారు శివాజీ నగర్ మండపంలో కర్నె శ్రీనివాస్ ద్యావతి రాజేశ్వర్ గోడ పురం సందీప్ రమేష్ గౌడ్ జలంధర్ గౌడ్ దాసరి రాజన్న తుమ్మనపల్లి లక్ష్మణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు శాంతిభద్రతల దృశ్య మండపాలను పోలీస్ సిబ్బందితో ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు.

# ఎడతెరిపి లేని వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, కమిషన్ స భ్యురాలు కుస్రం నీలాబాయి

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)



రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురా లు కుస్రం నీలాబాయి కోరారు. నదులు, వాగులు లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు వంటి ప్రాంతాలకు వెళ్ళకూడదు అని సూచించారు.అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదు, ప్రయాణాలు వా యిదా వేసుకోవాలని సూచిం చారు.

రైతన్న జర భద్రం.

రైతులు పొలాలో విద్యుత్ మో టార్ల వద్ద జాగ్రత్తలు వహించా లని, విద్యుత్ స్తంభాలను గా ని, వైర్లను కానీ చేతులతో తాక కూడదని, నీరు నిలువ ఉన్నవి దృుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరిన రాంజీ గూడ గ్రామస్తులు



సిరికొండ, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)

సిరికొండ మండలంలోని రాంజీ గూడ గ్రామస్తులు సిరికొండ మాజీ సర్పంచ్ పెంటన్న, మాజీ ఎంపీటీసీ ఎక్బాల్ ఆధ్వర్యంలో గురువారం బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాదవ్ సమక్షంలో అధికార కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా గ్రామస్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాత్రి పగలు, ఎండ వాన లెక్కచేయ కుండా ప్రజలకు అందుబాటు లో ఉండడాన్ని గమనించి బీఆ ర్ ఎస్ పార్టీ తెలంగాణకు ఒక శ్రీరామ రక్ష అని అన్నారు.

# మార్గమధ్యలో పాస్పోర్ట్ కోల్పోయిన యువకుడు

కడెం, ఆగష్టు 28 (ప్రజా జ్యోతి:)

మండలం లోని లింగాపూర్ గ్రా మానికి చెందిన గురిజల రాజు తన పాస్పోర్ట్ ను బస్ లో ప్రయాణిస్తుండగా కోల్పోయాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఏప్రిల్ 25 వ తారీకు న గురిజల రాజు తన పని ని మిత్రం ఇంటి నుండి బయలు దేరి వెళ్ళి మెట్పల్లి పట్టణం నుండి ముంబయికి బస్ లో వెళుతున్న సమయంలో మార్గ మధ్యలో తన %డి%8806442 నెంబర్ గల ఒరిజినల్ పాస్పోర్ట్ కోల్పోవడం జరిగిందని అన్నా డు. పాస్పోర్ట్ కోల్పోయిన అ నంతరం ఆనాటి నుండి నేటి వరకు ఎంత వెతికిన దొరక లేదని అన్నాడు. సోషల్ మీడియా తదితర వాటిలో ప్రసారం చేసిన కూడా కోల్పోయిన పాస్పోర్ట్ దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. పాస్పోర్ట్ అధికారులు స్పందించి మళ్లీ కొత్త పాస్పోర్ట్ ఇప్పించాలని గురి జాల రాజు అధికారులను కోరా రు.



# ఫోర్జరీ పత్రాలతో ఓటు హక్కు ను మార్పిడి చేసిన 4 గురు వ్య క్తుల అరెస్టు

ఫోర్జరీకి సహకరించిన ఆర్ఐ రిమాండ్

ఇచ్చోడ సిఐ బండారి రాజు

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)



ఫోర్జరీ పత్రాలతో ఓటు హక్కు ను మార్పిడి చేసిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి ఫోర్జరీకి సహకరించిన ఆర్ ఐ ని రిమాం డ్ కు పంపించినట్లు ఇచ్చోడ సిఐ బండారి రాజు తెలిపారు. గత 25 న ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో కదం వనిత ,కదం సుభాష్, భార్యాభర్తలు గ్రామము అడేగా మ (బి) గ్రామం నుండి వారి ప్ర మేయం లేకుండా వారి ఓట్లు ఇ చ్చోడ గ్రామానికి బదిలీ అ య్యాయి అని మండల తహ సిల్దార్ సత్యనారాయణరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇచ్చో డ పోలీస్ స్టేషన్ లో ఫోర్జరీ సెక్షన్ కింద కేసు నమోదు చే యడం జరిగిందని అన్నారు. అయితే దీనిపై విచారణ లో భాగంగా గత 27 న నిందితుల ను పట్టుకొని విచారించగా వా రు కదం విశాల్, సిందే అచ్యు త్, కదం ధనరాజ్ నకిలీ రెసిడె న్షియల్ సర్టిఫికెట్ తయారు చే సి ఎలక్ట్రోరల్ పోర్టల్ లో ఫాం -8 లో అప్లయ్ చేసి రెవెన్యూ అధికారుల సహాయంతో ఓటు హక్కు అడగాం - బి గ్రామం నుండి ఇచ్చోడ గ్రామం కు మా ర్చడం జరిగిందని పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన ఆర్ ఐ ఇచ్చోడ హుస్సేన్ ను కూడా నిందితుడుగా చేర్చడం జరిగిం దని సిఐ పేర్కొన్నారు. ప్రాథమి క విచారణ అనంతరం కదం వి శాల్, సిందే అచ్యుత్, కదం ధ న్ రాజ్, హుస్సేన్ లను అరేస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ వివరించారు. దీనిపై ఇంకా దర్యాప్తు కొనసా గుతున్నదని, విచారణ అనం తరం పూర్తి వివరాలు త్వరలో వెల్లడి చేస్తామని అన్నారు.

# 2న ఇచ్చోడ లో ఆసరా చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సన్నాహక సభ

ఇచ్చోడ, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)

సెప్టెంబర్ 2న ఇచ్చోడలో ఆస రా చేయూత పెన్షన్దారుల మ హా గర్జన సన్నాహక సభ నిర్వ హిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జి ల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేష్ మాదిగ తెలిపారు. ఈ సభ కు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఇచ్చోడ మండల కేంద్రంలో ఎ మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఏర్పా టు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పకులు మందకృష్ణ మాదిగ నే తృత్వంలో సెప్టెంబర్ 9 న పెరే డ్ గ్రౌండ్ హైదరాబాదులో మ హా గర్జన నిర్వహిస్తున్న నేప థ్యంలో 20 నెలలుగా పెండింగ్ లో ఉంచిన ఆసరా చేయుత పెన్షన్ల ప్రభుత్వం వెంటనే పెం చాలని రాష్ట్ర వ్యాప్త పర్యటన లో భాగంగా వచ్చే నెల 2 న ఇ చ్చోడ మండల కేంద్రానికి మ ధ్యాహ్నం 3 గంటలకు రాను న్నారని తెలిపారు.వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలని వృద్ధులు, వితంతువులు, ఒం టరి మహిళలు, చేనేత,గీత, బీడీ కార్మికుల పెన్షన్ 4000 ల కు కుందరాల క్రీడత కలిగిన వా రికి 15000 లకు పెన్షన్ పెం చాలని, పెన్షన్ పెంచడం పట్ల సిఎం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆసరా చేయుత పెన్షన్ దారులు పెద్ద ఎత్తున ఈ భారీ మహా గర్జన సన్నాహక బహిరంగ సభకు తరలివచ్చి జయప్రదం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రా ష్ట్ర సీనియర్ నాయకులు, దుబ్బాక సుభాష్ మాదిగ, సిరిసిల్ల భూమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షులు బరుకుంట సుభాష్ మా దిగ, ఎర్రన్న మాదిగ, కొల్లూరి శేఖర్, రేణిగుంట సురేష్, దర్శ నాల పోశెట్టి, ఆరేపల్లి రవి, ముదిగనిపల్లి పాల్గొ న్నారు.



# పిడిఎస్ యు విద్యార్థి పోరుబాట యాత్ర

## వెలుగులోకి వచ్చిన సమస్య లు

## పిడియస్ యూ అధ్యక్షులు సిడం సాయికుమార్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 28, (ప్రజా జ్యోతి)**





పిడిఎస్ యు ఆధ్వర్యంలో చే పట్టిన పోరు బాట యాత్ర లో విద్యార్థుల సమస్యలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి అని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు సిడాం సాయి కుమార్ అన్నా రు. అదిలాబాద్ కేంద్రంలో సం క్షేమ వసతి గృహాలు అస్తవ్య స్తంగా మారిపోయాయని, మర మ్మత్తులు లేక శిధిలావస్థలో ఉ న్నా పట్టించుకునే నాధుడే కరు వయ్యారని అన్నారు. పిడి య స్ యూ రాష్ట్ర నాయకులు అశోక్ జెండా ఊపి ప్రారంభిం చారు. పిడిఎస్ యు ఆధ్వర్యం లో నిర్వహించే విద్యార్థి పోరు బాట యాత్ర అదిలాబాద్ చేరు కున్న సందర్భంగా పట్టణంలో వివిధ వసతి గృహాలు, కళాశా లలను సందర్శించారు. ఈ సం దర్భంగా వెలుగులోకి వచ్చిన సమస్యలను ఈ సందర్భం గా వివరించారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ గిరిజన,షెడ్యూల్ కులాల వస తి గృహాలు,మురికి వాడలుగా మారిపోయాయని, మరుగు దొ డ్లు అపరి శుభ్రంగా, శిథిలావ స్థలో ఉండి విద్యార్థుల కాల కృ త్యాలకు ఆటంకం కలుగుతుం దని, వర్షాకాలం కావడంతో వి ద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. వర్షాలు తీవ్రం కావడం తో వర్ష పునీరు వసతి గృహాలలోకి వ చ్చి చేరడంతో విద్యార్థులు వస తి గృహాలు కాలిచేయాల్సిన ప రిస్థితి దాపురించిందని అన్నా రు. కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి భవనాలకు రంగులు లేక పాకురు పట్టి భవనాలు క ల తప్పాయని అన్నారు. కనీ సం విద్యార్థులకు సురక్షిత మం చినీటి లేని పరిస్థితి ఉందని తె లిపారు. మణుగూరులో బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ అద్దె భవ నంలో కొనసాగుతుందని మూ డేళ్లుగా అద్దె చెల్లించక పోవ డంతో భవన యజమానులు విద్యార్థులను బయటకు వెళ్ళ కొట్టే పరిస్థితి వచ్చిందని తక్షణ మే విద్యార్థులకు సొంత భవ నం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దారుణంగా వసతి గృహాలు,కళాశాలలు ఉంటే ప్రభుత్వం మాత్రం ఏమా త్రం సరిపడ నిధులు కేటాయిం చకుండా నిర్లక్ష్య వైఖరి అవలం బిస్తుందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చి న హామీ ప్రకారం విద్యారంగాని కి తగిన నిధులు కేటాయించా లని డిమాండ్ చేశారు. ఇప్పటి కే పెండింగ్ లో ఉన్న ఫీజు రి యంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయాలని, ఫీజు ని యంత్రణ చట్టాన్ని తీసుకు రా వాలని, పాఠశాలలో నాణ్యమై న మధ్యాహ్న భోజనాన్ని అం దించాలని, యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు నాయకులు జిల్లా ఉ పాధ్యక్షులు కుమార రాకేష్, అధికారి అరుణ్, శ్రీకాంత్, క్రు శంగా ఆనందరావు, జ్యోతి రా వ్, శిల్ప, అనుష్క ,మమత, గిరిజ తదితరులు పాల్గొన్నా రు.

# వద్యాల్లో వినాయక విగ్రహాల పంపిణీ



**లక్ష్మణ చాంద, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

మండలంలోని వద్యాల్ గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీపీ కొంద్ర లక్ష్మినరేష్ రెడ్డి గ్రామస్తులకు 200ల వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వినాయక చవితిని ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని వినాయకుని ఆశీస్సులు అందరి పైన ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారా గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కిరణ్ ఠాగూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వినాయక ప్రతిమల పంపిణీ



**లక్ష్మణ చాంద, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలో బుధవారం రోజున వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్మల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్ కవిత దంపతులు 200 ల వినాయకుని ప్రతిమలను గ్రామస్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మూడు సంవత్సరాల నుండి వినాయకుని విగ్రహాలను ఉచితంగా గ్రామంలో పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామస్తులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుంకరి సురేష్,బిట్లింగు రజినీకాంత్, అస్గర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హ్యాండీక్యాప్డ్ కాలనీ సర్వ గణేష్ మండల్ వద్ద అన్నదానం

ఆదిలాబాద్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి ) తొమ్మిది రోజులు జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆదిలాబాద్ పట్టణం లోని వికలాంగుల కాలనీ మహావీర్ హనుమాన్ ఆలయ సర్వ గణేష్ మండల్ వద్ద ఘనంగా గణనాధుల మండపం వేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి బుధవారం సాయంత్రం అన్నదానం నిర్వహించారు.నవరాత్రుల్లో రోజుకో విధంగా నైవేద్యాలతో పాటు భజనలు అన్నదానాలు ఆయా సంస్కృత కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ అన్నప్రసాద కార్యక్రమం లో



మహావీర్ హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, , కాలనీ వాసులు, భక్తులు మహాప్రసాదం స్వీకరించారు.



# ఫోన్ కొట్టు సమస్య చెప్పు.. సమాధానం పట్టు

-బోథ్ సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ అనుసరిస్తున్న తీరుకు నిదర్శనం

-ప్రమాదాలను చూసి చలించిన హృదయం

-బోథ్ మార్కెట్ ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేయించిన చట్ల ఉమేష్

సొంత నిధులతో మొరం పోయించి గుంతలు పూడ్చివే

జేసీబీతో రోడ్డును బాగు చేయించడంతో అభినందించిన గ్రామస్థులు

బోథ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)

బోథ్ మండల కేంద్రంలోని ప్రధాన మార్కెట్ రహదారి కల్వర్టు వద్ద బండలు తేలి ప్రమాదకరంగా మారింది. గ్రామ ప్రధాన మార్కెట్ రహదారి కావడంతో నిత్యం ఈ కల్వర్టు వద్ద గ్రామస్థులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గ్రామస్థులు ఈ విషయాన్ని సామాజిక సేవకులు చట్ల ఉమేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన ఉమేష్ గురువారం తన సొంత నిధులతో కల్వర్టు వద్ద రహదారిని జేసీబీతో బాగు చేయించడంతో పాటు మొరం పోయించి రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేయించారు.చెప్పిన వెంటనే సమస్యకు పరిష్కారం చూపించిన ఆయనను గ్రామస్థులు అభినందించారు. ప్రతి ఒక్కరూ తమ వంతుగా గ్రామాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.



# గ్రామంలో గుంతల పూడ్చివేత- యువ నాయకుడి ఔదార్యం

**బోథ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

సోనాల మండలంలోని దేవుల్ నాయక్ తండా గ్రామంలో రోడ్డు గుంతలుగా మారి, ప్రయాణానికి ఇబ్బందికరంగా మారింది, గ్రామం లోని,సిసి బీ టీ రోడ్ నడవడానికి చాలా ఇబ్బంది కరంగా ఉండడంతో,బీ ఆర్ ఎస్,యువ నాయకుడు రాథోడ్ ప్రదీప్ దృష్టికి వెళ్లడం తో వెంటనే స్పందించిన ప్రదీప్ మొరం, వేయించారు, గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చినా ఎమ్మెల్యే అనిల్ యాదవ్ సహకారంతో, సహాయ సహకారాలు అందిస్తామని రాథోడ్ ప్రదీప్ అన్నారు కార్యక్రమంలో బోథ్ మండల బంజారా లైవ్ ఇంచార్జ్ అధ్యక్షులు జాదవ్ కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ రాథోడ్ ప్రశాంత్, రాథోడ్ చేతన్ తదితరులు పాల్గొన్నారు



## ఆది కర్మయోగి పథకం ద్వారా గిరిజనులకు సంక్షేమ, అభివృ ద్ధి పథకాల అమలు

### గిరిజన సంక్షేమ శాఖ ఉపసం చాలకులు జాదవ్ అంబాజీ

ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 28, (ప్రజా జ్యోతి)

గిరిజనులలో వెనుకబడి ఉన్న వారికి ప్రభుత్వ అభివృద్ధి, సం క్షేమ ఫలాలు అందించేందుకు ఆది కర్మయోగి పథకం ద్వారా కృషి







చేయడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ ఉపసం చాలకులు జాదవ్ అంబాజీ అన్నారు. గురువారం ఉట్నూర్ కొమరం భీం కాంప్లెక్స్ లోని పి. ఎం.ఆర్.సి.లో ఏర్పాటు చేసిన బ్లాక్ మాస్టర్స్ శిక్షణ తరగతుల ను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మాట్లాడు తూ గిరిజనులకు విద్య, వై ద్యం, త్రాగునీరు, సమతుల ఆ హారం, ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యంగా ఆది కర్మయోగి పథకం అమలు చే యడం జరుగుతుందని తెలి పారు. 7 శాఖల ఉద్యోగులు సమన్వయంతో గిరిజన గ్రా మాలలో వారి స్థితిగతులను అధ్యాయనం చేసి వారిని ప్రో త్సహించి అభివృద్ధి వైపు అ డుగులు వేసే విధంగా చైతన్య వంతులను చేయవలసిన బా ధ్యత బ్లాక్ లెవెల్ మాస్టర్స్ దే నని అన్నారు. గిరిజనుల అవ సరాలను గుర్తించి తగు చర్య లు తీసుకోవాలని, వారి సంక్షే మం దిశగా కృషి చేయాలని తెలిపారు. దేశంలోని 30 రా ష్ట్రాలు, 550 జిల్లాలలోని లక్ష గ్రామాలలో ఉన్న 20 లక్షల మంది గిరిజనులలో నాయక త్వ లక్షణాలు పెంపొందించ డం, తద్వారా మిగతా గిరిజ నులను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా పని చే యాలని తెలిపార. 3 రోజుల పాటు శిక్షణ కొన సాగుతుంద ని, ఈ శిక్షణలో నేర్చుకున్న అం శాలతో గిరిజనులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపా రు. గిరిజనుల అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి పథకం విజయ వంతం చేసేందుకు అందరూ స మిష్టిగా కృషి చేయాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎ. పి.ఓ.పి.వి. టి.జి. మెస్రం మనో హర్, ఐ.టి.డి.ఎ. ఈ.ఈ. తా నాజీ, ఎ.సి.ఎం ఓ. అర్క జగ న్, పేసా సమన్వయకర్త వసం తరావు, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, దేవరావ్, ఎ.టి.డి.ఓ.లు, గిరిజన సంక్షే మ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లజాబితా ప్రదర్శన



బోథ్, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశానుసారం గురువారం బోథ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల వివరాల జాబితాను ఎంపీడీవో ఎల్ రమేష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 30వ తేదీ లోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలి అని సూచించారు. అనంతరం మండలంలోని దన్నూరు బి గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. ముఖ్యంగా 21 గ్రామపంచాయతీలలో 182 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అతుల్ కుమార్, సీనియర్ అసిస్టెంట్, ప్రభు, సంతోష్ రెడ్డి, కార్యదర్శి శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## వాగు ప్రవాహంలో మేకలు గొర్రెల మృతి




ఆదిలాబాద్ ఆగస్టు 28 (ప్రజాజ్యోతి

అదిలాబాద్ జిల్లా సాత్నాల మండలం పార్డి(కే ) గ్రామంకు చెందిన హాస్టక్ సుభాష్ యొక్క నాలుగు మేకలు,నాలుగు గొర్రెలు సాత్నాల వాగునుండి నీరు ఉదృతంగా ప్రవహించడంతో గురువారం రోజున రామయి వాగులో దాటుతుండగా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందాయి. మూడు గొర్రెలు ఒక మేక లభించింది. వాటికి తాహసిల్దార్ జాదవ్ రామారావు శవ పంచనామా చేశారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా కృషి చేస్తానన్నారు.

## భారీ వర్షాల కారణంగా లో త ట్టు ప్రాంతాలు జలమయం

మావల ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లాలో విస్తారం గా కురుస్తున్న వర్షాలు వల్ల మావల గ్రామంలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అ య్యాయి. ఎడతెరపి లేకుండా కూరుస్తున్న వర్షాల కారణంగా జలమయమాయ్యాయి. ప్రజ లు తమ రోజువారి పనులు మానుకొని తమ గ్రామానికి ఆ నుకోని ఉన్న చెరువు, ఊరుని సైతం ముంచేత్తే రీతిలో భ యాందోళనకు గురి చేస్తుందని, గ్రామ ప్రజలు ప్రాణాలు గుప్పె టల్లో పెట్టుకొని రోజులు లెక్క పెడుతున్నారు. గత కొద్ది రోజు లుగా కురుస్తున్న వర్షాలకు గు రువారం కాస్త సూర్యుడు ప్రకా శించడంతో కొద్దిగా ఉపశమ నం లభించిందని గ్రామ ప్రజలు తెలిపారు.




## వరద ప్రభావిత ప్రాంతాన్ని సం దర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రోడ్డు తెగిపోవడంతో రాకపోక లు జరగకుండా పోలీస్ సిబ్బం ది ద్వారా పర్యవేక్షణ**

**అత్యవసరమైతే తప్ప బయట కు రాకూడదని సూచన**

**హరి ఓం కాలనీ ప్రజలు జాగ్రత్త గా వ్యవహరించాలని సూచన**

**రోడ్డు, విద్యుత్ సౌకర్యం కై సం బంధిత అధికారులకు సమా చారం**

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 28, (ప్రజా జ్యోతి)

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు దృష్ట్యా ఆదిలాబాద్ జిల్లా కేం ద్రం లోని హరి ఓం నగర్ ప్రాం తానికి వెళ్లే రోడ్డు తెగిపోవడం తో సంఘటన స్థలాన్ని జిల్లా ఎ స్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సందర్శించి అధికారులకు ప లు సూచనలు చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో తప్ప బయటకు రాకూడదని సూచిం చారు. రోడ్డు కల్వర్టుల పై నుం డి ప్రవహించే సందర్భంలో వా టిని దాటకుండా ఉండాలని, వేరే మార్గాలను ఉపయోగించి పట్టణానికి చేరుకోవాలని సూ చించారు. ప్రజలు దాటకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగు తుందన్నారు. వరద ఉధృతి పూర్తి అయ్యేంతవరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో మావల సీఐ కర్ర స్వామి, సి బ్బంది పాల్గొన్నా రు.



## గోదావరి పరివాహక ప్రాంతంలో చిక్కుకున్న వ్యక్తి వివరాలు ఆరా తీసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణ చాంద, ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలోని ముని పెల్లి గ్రామ గోదావరి ప్రవాహం వలన కుర్రు ప్రాంతంలో చిక్కుకున్న బర్రెల కాపరి బానోత్ శంకర్ విషయాన్ని తెలుసుకున్న నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గురువారం రోజున జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి ఆయనను సురక్షిత ప్రాంతానికి చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. అలాగే బిజెపి మండల నాయకులను ప్రభావిత ప్రాంతాల్లోకి వెళ్లి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. మండల అధ్యక్షులు గాండ్ల చిన్నయ్య, నాయకులు అడ్వాల రమేష్, ఓసరాజు గోదావరి పరివాహక ప్రాంతానికి వెళ్లి అక్కడి పరిస్థితులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పి జానకి షర్మిల కు వివరించారు.



# తాబేలుని కాపాడిన అమీర్ ను అభినందించి న ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్




**(సిర్పూర్ టౌన్): ఆగస్టు 28, ప్రజా జ్యోతి న్యూస్:-**

కొమురం భీం ఆశిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో మెయిన్ రోడ్డుపై తాంబేలు కనిపించడంతో అమీర్ అనే యువకుడు అట్టి తాంబేలు గమనించి వాహనాల ప్రమాదాల భారీ నుండి రక్షించి అటవీ శాఖ అధికారులు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫారెస్ట్ సిబ్బంది ఆమీర్ అనే యువకుడి వద్దకు చేరుకొని అతని దగ్గర నుండి తాబేలు తీసుకొనిఅధికారులకు సమాచారం అందించగా ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తాబేలును ప్రమాద దారి నుండి రక్షించిరక్షించి సమాచారం అందించిన అమీర్ అనే యువకుడిని ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ అభినందించారు. అనంత రం వారు మాట్లాడుతూ! మా సిబ్బంది బీట్ అధికారి అరవింద్ ను పంపించి యువకుడి దగ్గరనుండి తాంబేలను తీసుకొని పెన్ గంగ నదిలో సురక్షితంగా వదిలేసామని అన్నారు. వరదల వల్ల తాబేళ్లు, మొసళ్ళు మరియు వన్యప్రాణులు, వాటి ఆవాస ప్రాంతాల నుండి బయటకు వచ్చే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, వాటిని గమనించి నట్లయితే, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఇంచార్జ్ ఎఫ్ఆర్వో ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాటికి హాని తలపెట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పరిత్రాన్ పాట్ పూజు వల్ల దుఃఖాలు తొలిగిపోతాయి: బంతే భరద్వాజ్

**వాంకిడి,ఆగస్టు 28(ప్రజాజ్యోతి )**

వాంకిడి మండలంలోని బౌద్ధులు తమ ఇండ్లలో పరిత్రాన్ పాట్ పూజ జరిపించడం వల్ల దుఃఖాలు తొలగిపోయి సుఖ శాంతులు విరజెల్లు తాయని బౌద్ధ గురువు బంతే భరద్వాజ్ ప్రబోధించారు. గురువారం వాంకిడి మండల కేంద్రంలోని కేబీ నగర్ ప్రాంతంలో నిర్వహించిన ప్రవచన కార్యక్రమం పాల్గొని ప్రబోధించారు. వర్షవాస్ ప్రారంభమై 50 రాజులు పూర్తి అవుతున్నా సందర్భంగా ఆయన ఈ ప్రవచనం చేశారు. బౌద్ధులకు ఆషాఢ మాసం నుండి అశ్విని మాసం వరకు మూడు నెలల కాలం చాలా పవిత్ర మైన రోజులని ఈ రోజు లల్లో ప్రతి బౌద్ధులు తమ ఇండ్లలో బుద్ద పూజ,దమ్మ పూజ,సంఘ్ పూజ తోపాటు పరిత్రాన్ పాట్ పూజ జరిపించడం వల్ల విజ్ఞానం ఉత్పన్నం అవుతుందని బోధించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత దేశంలోని అణగారిన ప్రజలకు1956 అక్టోబర్ 14న బౌద్ధ దమ్మ దీక్ష ఇచ్చారని దాంతో బాబాసాహెబ్ అనుయువులు బౌద్ధం లోకి మరి సుఖమయ జీవనం కల్గి ఉన్నారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. జిల్లాలోని బుద్ద విహార్ లల్లో నిర్వహించే బౌద్ధ ప్రవచనం కార్యక్రమానికి అధిక సంఖ్యలో అందరూ తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా మండల గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, అంబేద్కర్ యువజన సంఘం సంయుక్త కార్యదర్శి రోషన్ ఉప్రే,బౌద్ద సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే రాజేశ్వర్ ఉప్రే ఉపాసకులు పాండుజి జాడే, దేవాజీ మహాత్మే,రమేష్ , రాజేంద్ర ప్రసాద్, శ్రీధర్,శివరాం,బయనబాయి, లక్ష్మీ బాయి, తదితరులు పాల్గొన్నారు.



# బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ని సన్మానించిన బౌద్ధ, అంబేద్కర్ నాయకులు

**వాంకిడి,ఆగస్టు 28(ప్రజాజ్యోతి)**



వాంకిడి మండల కేంద్రంలోని తపాల కార్యాలయానికి ఇటీవల నూతనంగా వచ్చు ఛార్జి తీసుకున్న పోస్ట్ మాస్టర్ సంజిత్ కు మర్యాద పూర్వకంగా కలిసి శాల్వతో,పూల బుకే తో సన్మానం చేశారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ద మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ వాంకిడి మండలంలోని వాంకిడి, ఇంథాని, కిర్డి, కనర్గాం ,కమన,వెలిగి,బొంబార సబ్ పోస్ట్ ఆఫీసుల పరిధిలోని గ్రామాల ప్రజలు చేసే ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి డబ్బులు,వృద్ధులకు ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పథకం డబ్బులు వారికి ఆలస్యం చేయకుండా అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల భారతీయ బౌద్ధ మహాసభ గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే,సమాజ్ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే ఉపాసకులు పాండుజి, దేవాజీ మహాత్మే, శ్రీధర్,పలువురు గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో సీ ఐ, ఎస్ ఐ కి ఘన సన్మానం.



**లక్షెట్టిపేట ఆగష్టు 28(ప్రజాజ్యోతి):**

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో లక్షెట్టిపేట సీ ఐ, ఎస్ ఐ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ రమణమూర్తి మాట్లాడుతూ..... ప్రజలకు ఏ కష్టం ఎదురైనా 24 గంటలు అందుబాటులో ఉంటామని అన్నారు. ఉత్తమ ఉద్యోగులుగా లక్షట్టిపేట సీఐ రమణమూర్తి మరియు ఎస్సై సురేష్ లకు ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు వచ్చిన సందర్భంగా స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలు ఏ కష్టం వచ్చినా తమను సంప్రదించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఉత్తమ ఉద్యోగులుగా అవార్డు వచ్చిన సందర్భంగా లక్షెట్టిపేట ఈ సందర్భంగా ఎస్సై సురేష్ వ్యాపారుల ఉద్దేశించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటించినట్లయితే తమను తాము కాపాడుకోవడమే కాకుండా తమ కుటుంబాలను కూడా కాపాడుకున్న వారవుతారన్నారు. మెడికల్ వ్యాపారులు రోగులకు మందులు అందించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో లక్షట్టిపేట యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కొత్త కిరణ్ కుమార్, పాల్గొన్నారు..

# నది పరివాహక ప్రాంతాలను సందర్శించిన అధికారులు



**జైపూర్: ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ వనజ రెడ్డి పేర్కొన్నారు,ఎంపీడీవో సత్యనారాయణ,సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తో కలిసి గురువారం నది పరివాహక ప్రాంతాలైన జైపూర్ మండలంలోని కుందారం,కిష్టాపూర్,వేలాల,పౌనూర్,శివ్వారం,గ్రామాలను సందర్శించి ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తమై అధికారులకు సమాచారాన్ని తెలియజేయాలని అన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలకు ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీరు ఎక్కువగా చేరడం వల్ల దిగువ ప్రాంతంలోకి సుమారు 8వేల క్యూసెక్కుల నీటిని క్రిందికి విడుదల చేయడం జరిగిందని నదీ పరివాహక ప్రాంతంలోనీ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు,ప్రజలందరూ నది సమీపం వైపు వెళ్లకూడదని పలు జాగ్రత్తలు తెలియజేశారు,దానితోపాటు సుందిల్ల బ్యారేజీని సందర్శించి ప్రవాహ ఉధృతిని పరిశీలించారు.


# కన్నుల పండుగా ,భక్తీ శ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రులు ప్రారంభం

**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన వినాయక చవితిని పండుగను ప్రజలందరూ బుధవారం ఆనందాల మధ్య కన్నుల పండుగా ,భక్తీ శ్రద్దలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తున్నా కూడా పట్టణం లో ఏర్పాటు చేసిన గణనాధుల మండ పాలకు పెద్ద పెద్దగణేశ మహారాజు విగ్రహాలను బ్యాండ్ మేళాల చప్పుళ్ళతో జై కొడుతూ తీసుకు వచ్చారు. వేద పండితులైన బ్రాహ్మోత్తములతో పూజలు చేపించారు . నవరాత్రుల మొదటి రోజైన వినాయక చవితి నాడు ఈ రోజు జరిగే మేదరి రో జు పూజలో కూర్చునే దంపతులతో పూజలు చేయించారు. పట్టణం లోని ప్తముఖ విశ్వనాథ ఆలయంలో పట్టణ ఆర్యవైస్య సంఘం తరపున శివుడు ,సర్పం తో కూడిన వినాయకుడు, అలాగే ఏర్పాటు చేసిన బస్టాండ్ ఏరియాలోని హరిఓం గణేష్ మండలి, మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఐ బి చౌరస్తా వద్ద గల్లిలో శ్రీ బాల గణేష్ మండలి వినాయకుడు వెంకటేశ్వరా థియేటర్ చౌరస్తా చింతపండు వాడలో మిత్ర గణేష్ మండలి , గణనాధుల భారీ విగ్రహాలు అందరి ఆకట్టు కుంటున్నాయి . లో శ్రీ బాల గణేష్ మండలి లో ముంజం



స్పందన-రాకేశ్ దంపతులు విగ్రహ ప్రాదాతలు ఉన్నారు .,ఇల్లల్లో ఈ సారి మట్టి తో తయారు చేసిన బొజ్జ గణపయ్య ప్రతిమలతో పూజలు చేయడం విశేషం . శ్రీరాంపూర్ ఏరియ లోని కార్మిక వాడల్లో కూడా మట్టి తో తయారు చేసిన బొజ్జ గణపయ్య ప్రతిమలతో పూజలు చేశారు .



# తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకత్వం పిలుపుమేరకు దశల వారి పోరాటాలు

**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**



మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు డిపార్ట్మెంట్ లలో మొదటి బదిలీలో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల మీద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం( టిబిజికేఎస్ ) కేంద్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు దశల వారి పోరాటంలో భాగంగా గురువారం నల్ల బ్యాడ్జీలను ధరించి గని మేనేజర్లకు వినతి పత్రాలు ఇచ్చారు .ఎస్ ఆర్ పి- 3 గనిలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి , ఫిట్ సెక్రటరీ తీగల వెంకటరెడ్డి, ఏరియా సెక్రటరీలు సాదుల భాస్కర్,ఉత్తేజి రెడ్డి, నరేష్,సాల్మన్, మోట పలుకుల గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఓసి లో ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ , క్రాంతి, ఆంజనేయులు, బుర్ర శ్రీనివాస్, సమ్మయ్యలు, ఆర్కే-5 గని లో కేంద్ర చీఫ్ ఆర్గనైజ్ సెక్రెటరీ పొగాకు రమేష్, ఫిట్ సెక్రటరీ దుర్గం రవికుమార్, గోవిందురాల రమేష్, జాడి శ్రీనివాస్, రాజేశం, రాజేందర్ సెగ్గం రవి, శ్రీనివాస్ సురేందర్ లు, ఆర్కె-7 గని లో కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య , ఫిట్ సెక్రటరీ రాజు నాయక్, పాదం శ్రీనివాస్, సప్ప రాజు, బిరుదు శ్రీనివాస్, గురుమూర్తి,మల్లికార్జున్, రాజేందర్ కృష్ణమూర్తి ,ఆర్కే న్యూటెక్ గనిలో కేంద్ర నాయకులు పెట్టం లక్ష్మణ్, ఫిట్ సెక్రటరీ ఉప్పల సంపత్, జైపాల్ రెడ్డి బుద్ధి ప్రసాద్, శంకర్, తలారి రవి జయకృష్ణ శ్రీకాంత్ , ఎస్ఆర్పి-1 గని లో ఏరియా సెక్రెటరీ వెంగళ కుమార్ స్వామి, తిరుపతిరావు, రాజేశం, సముద్రాల అన్వేష్ , సిహెచ్ పిలో ఏరియా సెక్రెటరీ బుస్సా రమేష్, ఫిట్ సెక్రటరీ అందే రాజకుమార్, శ్రీనివాస్ చారి, లక్ష్మణ్, ఓదేలు రమణారెడ్డి, మహిళా నాయకురాలు త్రివేణి, శ్రీరాంపూర్ వర్క్ షాప్ లో కేంద్ర కార్యవర్గ సభ్యులు గోనె స్వామి , మల్లయ్య, రాము వెంకటేశ్వర్లు,ఇందారం గని, ఓసీలలో కేంద్ర ఆర్గనైజ్ సెక్రెటరీ అన్వేష్ రెడ్డి ఏరియా సెక్రటరీ గొర్ల సంతోష్,ఫిట్ సెక్రటరీలు గడ్డం మల్లయ్య , గోగర్ల గోపాల్, రామారావు, పాల్గొన్నారు.

# మండపాలలో కొలువు దీరిన గణ నాథుడు

**వాంకిడి,ఆగస్టు 28(ప్రజాజ్యోతి )**



వాంకిడి మండల కేంద్రంలోని హనుమాన్ బస్తీ, ఇందిరా నగర్, శివాకేశవ నగర్, రామ్ నగర్, అర్జుగూడ, బెస్తవాడ, లక్ష్మి నగర్, పెర్కా వాడ, శివాలయం లతో పాటు, మండలం లోని వివిధ గ్రామాలలో గణేష్ నవరాత్రుల ను పురస్కరించుకొని మండపాలలో గణ నాథుడు కొలువు దీరినాడు, మండపాలలో కొలువు దీరిన గణ నాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకా లు గావించారు, 21 రకాల కూరగాయలతో, పిండి వంటలు స్వామి వారికీ నైవేద్యంగా సమర్పించారు , ప్రతి వాడ వాడాలో గణ నాథుడి నామ స్మరణ మారు మోగింది, రాత్రి వేళలలో మండపాలలో భజన కార్యక్రమాలు నిర్వహించారు..మండ పాలను శోభయానంగా విద్యుత్ దీపాలతో తీర్చి దిద్దరూ, భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గా కుండా అన్ని సౌకర్యాలు నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలం



**బెల్లంపల్లి ఆగస్టు 28 ప్రజాజ్యోతి**

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కారంలో ఎన్నికైన గుర్తింపు సంఘం ఎ.ఐ.టి.యు.సి. పూర్తిగా విఫలమైందని టీబీజీకేఎస్ నాయకులు బడికెల రమేష్, హనుమంతరావు, విమర్శించారు. గురువారం శాంతిఖని బాయి పై నల్ల బాడ్జి లు ధరించి నిరసన తెలిపారు. గని మేనేజర్ సంజయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. లా భాలా వాటా ప్రకటించడంలో కూడా ఎ.ఐ.టి.యు.సి. సింగరేణి యాజమాన్యం జాప్యం చేస్తున్నాయని ఆరోపించారు.

# పదవుల కోసం కాకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి



మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ): భారతీయ జనతా పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అందుకు తన నియామకమే నిదర్శనం , పదవుల కోసం కాకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ మీడియా కన్వీనర్ పల్లి రాకేష్ అన్నారు . దానికోసం పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తింపు ఉంటుందన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశానుసారం బిజెపి రాష్ట్ర నాయకులు రఘునాథ్ , బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు మంచిర్యాల జిల్లా బిజెపి మీడియా కన్వీనర్ గా పల్లి రాకేష్ ను నియమించారు .తనను నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు . రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని విధానాలను ఎండగడతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# వరద పరిస్థితులలో ప్రజా సంరక్షణ కోసం తక్షణ చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**

**కొమురం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 ప్రజా జ్యోతి**

కొమురం భీమ్ జిల్లాలోభారీ వర్షాల నేపథ్యంలో ఏర్పడనున్న వరద పరిస్థితులలో ప్రజల సంరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కొమరం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు కొమురం భీం జిల్లాలోని కెరమెరి మండలం



మెటపిప్రి, సంగవి గ్రామాలను సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రజల సంరక్షణ కొరకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని వరదలు తగ్గేంతవరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు



ప్రజల రక్షణ కోసం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 8500844365 నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవసర సహాయం సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్య పనులు రహదారి మరమ్మతులు ఇతర సహాయక చర్యలు వేగవంతంగా చేపట్టాలని అత్యవసర పరిస్థితులలో రక్షణ స్పందించడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో వరదనీటితో నిండిన కల్వర్టులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# టేకుమట్ల గ్రామములో సింగరేణి ఎస్టిపిపి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో టేకుమట్ల గ్రామపంచాయతీ భవనంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి అండ్ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు మరియు సింగరేణి సిఎండి. ఎన్ బలరాం గారి సూచనల మేరకు గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ, ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరాలను నిర్వహించాలని ఉన్నతాధికారుల సూచన మేరకు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, గ్రామ ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని, తద్వారా ముందస్తుగా వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చని ,గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు .అంతేకాకుండా శుక్రవారం 29 న శెట్ పల్లి గ్రామ పంచాయతీలలో ఈ వైద్యపరీక్షలు నిర్వహించబడతాయని, కావున, గ్రామస్తులు అందరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు .ఎస్టిపిపి డిస్పెన్సరి వైద్యులు డా. రవీందర్ మాట్లాడుతూ, ఈ వైద్యశిబిరంలో గ్రామప్రజలు వైద్యపరీక్షలు చేయించుకున్నారని, వారికి తగు మందులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 121 మంది వైద్య శిబిరం ను ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్ , డా. రవీందర్ ,ఎస్టిపిపి హాస్పిటల్ సిబ్బంది, సీనియర్ ఇన్స్ పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, టేకుమట్ల పంచాయితీ సెక్రెటరీ శ్రీనివాస్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు.



**లక్షెట్టిపేట ఆగస్టు 28(ప్రజాజ్యోతి):**

పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలను విజిలెన్స్ అధికారులు తనిఖీ గురువారం తనిఖీ నిర్వహించడం జరిగింది. తనిఖీలో భాగంగా ఫర్టిలైజర్స్ ముఖ్యంగా యూరియా నిల్వలను, రైతులకు డీలర్స్ అందించిన బిల్స్, డీలర్స్ కి కంపెనీల నుంచి వచ్చిన స్టాక్స్ మరియు లైసెన్సులు అన్ని తనిఖీ చేయడం జరిగింది. తనిఖీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్ మరియు ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తనిఖీ విజిలెన్స్ ఎస్పి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో, సిఐ ప్రశాంత్, లక్షెట్టిపేట మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, ఏఇ సి.హెచ్ సురేష్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది.

## ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల...



**బేజ్జూర్ ఆగస్టు28(ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ఎన్నికల కమిషనర్, మరియు కొమురం భీం జిల్లా ఎన్నికల అధికారి ఆదేశానుసారం. మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందుగురువారం 22 గ్రామ పంచాయతీ ల డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ మరియు డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ లను వార్డు ల వారిగా సమాచారార్థమై ప్రదర్శించబడినది, కావున ఏమైనా అభ్యంతరాలు ఉంటేఈనేల అఖరితేదిలోపు తెలుపవలసిందిగా.ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ తేలిపారుఅలాగె బేజ్జూర్ గ్రామపంచాయతీ లోకార్యదర్శివైకుంఠంఆయపలు గ్రామ పంచాయతీ కార్యదర్శులు డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ మరియు డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ లను వార్డు ల వారిగా ప్రదర్శించబడినది. ఈకార్యక్రమంలోఅదికారులం.గౌరిశంకర్.ం ాజన్న.కార్యదర్శులు పాల్గోన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలలో నిబంధనలు పాటించాలి.

మందమర్రి , ఆగష్టు 28 (ప్రజాజ్యోతి):



వినాయక చవితి ఉత్సవాలను ప్రజలు ప్రశాంతంగా, సూరక్షితంగా జరుపుకోవాలని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి సూచించారు. బుధవారం సిఐ శశిధర్ రెడ్డి గణేష్ మండప నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పండగను ఆనందంగా భక్తి శ్రద్దాలతో జరుపుకునే క్రమంలో భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. గణేష్ మండపాల ఏర్పాట్లు గురించి పోలీస్ సిబ్బందికి సమాచారం అందించాలని, కమిటీ సభ్యుల వివరాలు, నిమజ్జనం వివరాలు ఆన్ లైన్ లో తప్పనిసరిగా నమోదు చేయాలి అని తెలిపారు. పంచాయతీ రాజ్ లేదా మున్సిపాలిటీ, విద్యుత్ శాఖల నుండి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని అన్నారు. వివాదస్పద స్థలములలో మండపాలు ఏర్పాటు చేయకూడదని తెలిపారు.

# పదాధికారులందరూ పార్టీకి సమయం ఇచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ అభ్యర్థుల విజయానికి కష్టపడాలి**

**మంచిర్యాల జిల్లా బిజెపి పార్టీ పదాధికారుల నియామకం**

**నగునూరి వెంకటేశ్వర గౌడ్ , బిజెపి పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు**

**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

పదాధికారులందరూ పార్టీకి సమయం ఇచ్చి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ కోరారు . భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా పదాధికారుల నియామకం గురువారం జరిపినట్లు తెలిపారు .భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాం చందర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల జిల్లా పదాధికారులను నియమించడం జరిగిందని, ఈ జిల్లా కమిటీలో 6 గురు ఉపాధ్యక్షులు, ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు కార్యదర్శులు, జిల్లా కోశాధికారి, జిల్లా కార్యాలయ కార్యదర్శి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, జిల్లా మీడియా కన్వీనర్ మరియు జిల్లా ఐటీ కన్వీనర్ లను నియమించడం జరిగిందని, ఈ నియామకం తక్షణం అమలులోకి వస్తుందన్నారు .వీరితోపాటు జిల్లాలో 45 మంది జిల్లా కార్యవర్గ సభ్యులను 10 శాశ్వత జిల్లా ఆహ్వానితులను 10 మంది ప్రత్యేక ఆహ్వానితులను నియమించడం జరిగిందని, పార్టీకి చాలాకాలంగా పనిచేస్తున్న వారి సేవలను గుర్తించి ఈ నియామకం జరిగిందని అదేవిధంగా కొందరి రాజకీయ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని బాధ్యతలు ఇవ్వడం జరిగిందన్నారు అన్ని సామాజిక వర్గాలకు. మహిళలకు సరియైనటువంటి ప్రాధాన్యం కల్పించడం జరిగిందని, త్వరలోనే జిల్లా మోర్చాల అధ్యక్షులు మోర్చా జిల్లా కమిటీల నియామకం జరుగుతుందని, అలాగే అసెంబ్లీ కన్వీనర్లు తదితరుల నియామకాలు ఉంటాయన్నారు .

## సింగరేణి-రైల్వే అధికారుల భేటీ, బొగ్గు రవాణాపై విస్తృత చర్చలు



**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) అండ్ సివిఒ బి. వెంకన్న, ఐఆర్టిఎస్ గురువారం ఖుర్దా రోడ్ రైల్వే విభాగంలోని ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఖుర్దా రోడ్ డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం ) ఆలోక్ త్రిపాఠి, ఐఆర్ఎటిఎస్, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (సినియర్ డిఓఎం ) సునీల్ కుమార్, ఐఆర్ఎటిఎస్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (సినియర్ డిఓఎం) అనిల్, ఐఆర్ఎటిఎస్ పాల్గొన్నారు. సింగరేణి నైణి బొగ్గు గనుల నుంఛి సమీపంలోని రైల్వే గూడ్స్ షెడ్లు, సైడింగ్స్కు బొగ్గు రవాణా అంశంపై విపులంగా చర్చించారు. అందులో ముఖ్యంగా, హిందోల్ రైల్వే గూడ్స్ షెడ్ (70 కి.మీ), గ్లోబల్ వాషరీ సైడింగ్ (45 కి.మీ), పార్జుంగ్ రైల్వే గూడ్స్ షెడ్ (70 కి.మీ, ఏఎస్ఆర్ లిమిటెడ్) రూట్ మార్గాల ద్వారా ప్రత్యేక బొగ్గు రోడ్డు కారిడార్ సౌకర్యం ఉండటంతో, నిరంతరంగా ట్రక్కుల ద్వారా బొగ్గు రవాణా జరుగుతుంది. రోజుకు 4-5 రేకులు (రైల్వే రేక్స్) లోడ్ చేయడానికి ఇవి అనుకూలమని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇలా లోడైన బొగ్గు రేకులు పరదీప్ పోర్టు చేరి, అక్కడి నుండి తమిళనాడు జెన్కో , నార్త్ చెన్నై థర్మల్ పవర్ ప్రాజెక్ట్, ఉదంగుడి థర్మల్ పవర్ ప్రాజెక్టకు ఆర్ఎస్ఆర్ (రైల్-సి-రైల్ ) మార్గం ద్వారా సరఫరా చేయబడతాయని ఈ సందర్భంగా తెలిపారు . ఈ చర్చలు విజయవంతంగా ముందుకు సాగడానికి సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్డ్ మూవ్మెంట్ బి. వెంకన్న, చేసిన కృషి విశేషం, రైల్వే అధికారులతో సమావేశమవుతూ, సమన్వయం చేస్తూ, బొగ్గు రవాణా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. ఆయన పట్టుదల, కృషి వల్లే నేడు ఈ సమావేశం మరింత ఫలప్రదంగా మారిందని రైల్వే వర్గాలు తెలిపాయి . ఈ సందర్భంగా డిఆర్ఎం ఆలోక్ త్రిపాఠి, బొగ్గు రవాణాకు కావలసిన రేకులు నిరంతరం అందుబాటులో ఉంచేలా రైల్వే విభాగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## టీబీజీకేఎస్ నాయకుల నిరసన..

**మందమర్రి, ఆగష్టు 28(ప్రజాజ్యోతి):**

ఏరియా వర్కుషాప్ లో గురువారం ఉదయం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు మేడిపల్లి సంపత్ అధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ సింగరేణి వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35% వాటా కార్మికులకు ఇవ్వాలని, కార్మికులకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని అన్నారు. యాజమాన్యమే పన్ను చెల్లించాలని, వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గు గనులు కేటాయించాలని, అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డుకు వెళ్లే కార్మికులందరిని అన్ఫిట్ చేయాలని అన్నారు. 35 సంవత్సరాలు నుండి 40 ఏళ్లకు వయసు పరిమితిని పెంచిన యాజమాన్యం వారి లో టెన్త్ క్లాస్ సర్టిఫికెట్ లేని వారిని విజలెన్స్ కు పంపడం నిలిపివేయాలని వారికి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏరియా వర్కుషాప్ డి.జి.ఎం దూప్ సింగ్ లకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ పిట్ కార్యదర్శి రావు కొండల్ రావు, నాయకులు కొరవేణి లక్ష్మణ్ బాపు రావు, తోట రాజిరెడ్డి, ఇప్ప సమ్మయ్య, అచ్చ గురవయ్య ఇతర నాయకులు వర్కుషాప్ ఉద్యోగులు పాల్గొన్నారు.



## గణనాధుడి పూజలో పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని పాత మంచిర్యాల లో గల శ్రీ రామాలయం శివాలయం భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో వినాయక చవితి సందర్భంగా గణనాధుడి పూజా కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు పాల్గొన్నారు .మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ పెంట రాజయ్య , ఇతర స్థానిక ప్రజలు కూడా పాల్గొన్నారు .

## గ్రామపంచాయతీలవారిగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 28 ప్రజా జ్యోతి**

కొమరం భీమ్ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో పంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా వార్డుల వారీగా ప్రచురించడం జరిగిందని, మండల కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రచురించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తెలియపరచాలని, ఈనెల 31 వ తేదీ వరకు అభ్యంతరాలను పరిశీలించి సెప్టెంబర్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా నేపథ్యంలో ఈనెల 29వ తేదీన జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, 30వ తేదీన మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## స్థానిక ఎన్నికల ఓటర్ల జాబితా నోటీసు బోర్డులో ప్రదర్శన

**కాసిపేట ఆగస్టు 28 (ప్రజా జ్యోతి)**

కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్థానిక 2 వ సాధారణ ఎన్నికలు 2025 సంవత్సరం సర్పంచ్/వార్డు మెంబెర్ల ఎన్నికల్లో భాగంగా గురువారం గ్రామపంచాయతీల వారీగా ,డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా లను డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ ల జాబితాలను కాసిపేట మండల పరిషత్ కార్యాలయం నోటీస్ బోర్డ్ లో ప్రదర్శించడం జరిగింది అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి,సత్యనారాయణ సింగ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శేక్ సప్దర్ అలీ, సీనియర్ సహాయకులు ఆకుల లక్ష్మి నారాయణ,తిరుపతి జూనియర్ సహాయకులు పాల్గొన్నారు



# కాంట్రాక్టు కార్మికులకు బ్యాంకు జీతాలు, ఉద్యోగ భద్రత, వైద్య సౌకర్యం , మౌలిక సదుపాయాలు కల్పించాము

### ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

### ఏఐటీయూసీ లో చేరిన సివిల్ డిపార్ట్మెంట్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు



**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

కాంట్రాక్టు కార్మికులకు బ్యాంకు జీతాలు, ఉద్యోగ భద్రత, వైద్య సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు .సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్మెంట్లో గేట్ మీటింగ్ సమావేశా న్ని ఏర్పాటు గురువారం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్, ఉపాధ్యక్షులు కాతరాజు ప్రభాకర్ ఆధ్వర్యంలో సివిల్ డిపార్ట్మెంట్ లోని కాంట్రాక్టు కార్మికులు30 మంది సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సమక్షంలో 30 మంది చేరారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య , శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, సింగరేణి కాంట్రాక్టువర్కర్స్ యూనియ న్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ లు హాజరయ్యారు.ఈ సందర్భం గా మాట్లాడుతూ, సింగరేణి సంస్థలు దాదాపు 33 వేల మంది పైచిలుకు కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని యాజమాన్యం వారికి కనీస వేతనాలు చెల్లించడంలో యాజమాన్యం వైఫల్యం చెందిందన్నారు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న కాలంలోనే సింగరేణి చరిత్రలో ఏనాడు లేని విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా సింగరేణి కార్మికుల మాదిరిగా లాభాల్లో వాటాగా గత సంవత్సరం 5 వేలు ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా కాంట్రాక్టు కార్మికులకు ప్రమాదవశాత్తు మరణిస్తే 30 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించదానికి యాజమాన్యంతో మాట్లాడి బ్యాంకుల ద్వారా చెల్లించుటకు ఒప్పించడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు తో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య సౌకర్యం అందించే విధంగా ఈఎస్ఐ సదుపాయం కల్పించుటకు యాజమాన్యాన్ని ఒప్పించడం జరిగిందని, మరో రెండు మూడు నెలల్లో కాంట్రాక్టు కార్మికులకు ఈఎస్ఐ వైద్య సౌకర్యం అందుతుందని, కనీస వేతనాలు అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు అయ్యేవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామన్నారు.ఈ కార్య క్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ కార్యదర్శి నాగేశ్వరరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్, ఉపాధ్యక్షులు కాతరాజు ప్రభాకర్, కార్యదర్శి వీరేశం సహాయ కార్యదర్శి సురేంద్ర చారి, సోషల్ మీడియా ఇంచార్జ్ జాడి రాజ్ కుమార్, నరసింగారావు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజల రక్షణ దిశగా చర్యలు


### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 28 ప్రజా జ్యోతి:**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో వరద ఉధృతిని ఎం పి డి సి ఎల్ ఎస్.ఈ. తో కలిసి పరిశీలించి, మాత శిశు ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి లతో కలిసి గర్భిణులు, పిల్లల సంరక్షణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు గోదావరి నదిలో ఉధృతంగా ప్రవహిస్తుందని తెలిపారు. పైన కురిసిన వర్షాల కారణంగా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు నుండి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి ఇన్ ఫ్లో పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నదీ తీరం సమీపంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి నుండి గర్భిణులు, పిల్లలను ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రికవర్ అయిన వారిని వారి అభిప్రాయం మేరకు డిశ్చార్జ్ చేయడం, వేరే ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని, ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. 3, 4 రోజులలో వర్షం లేకపోతే నీరు తగ్గిపోతుందని, ప్రతి సంవత్సరం ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాత శిశు ఆసుపత్రిలో 139 మంది గర్భిణీలు, పసిపిల్లలు వైద్య సేవలుపొందుతున్నారని తెలిపారు. జిల్లాలోని జన్నారం, దండేపల్లి, భీమిని, తాండూర్, కోటపల్లి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయిందని, ఆయా మండలాలలో



లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగింది తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గణనాథుని అంజనీ పుత్ర ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం.

**....అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు**



**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 28 ప్రజాజ్యోతి**

మంచిర్యాల.వినాయక నవ రాత్రోత్సవాల్లో మొదటి రోజున అన్న దానం 2000 వేల మందికి పైగా ఘనంగా నిర్వహించారు.ప్రజలు అన్నదాతా సుఖీభవ అంటూ భక్తుల ఆశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్,మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ అన్ని దానాల్లో అన్న దానం గొప్పదని.సామాజిక కార్యక్రమాలలో అంజనీ పుత్ర సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు.గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అంజనీ పుత్ర అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరయింది. జనాభా సంఖ్యకు అనుగుణంగా భారీగానే అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లుసూరినేనీ కిషన్, కాసర్ల సదాందం, డైరెక్టర్ లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. విందు భోజనాలు.నోరూరించే హల్వా,జిలేబీ, ఒకవైపు.చింతపండుతో చేసిన పులిహోర మరోవైపు. ఔరా అనిపించేలా వంకాయ మసాలా ఇంకో స్పెషల్. ఇక వెజ్ బిర్యానీ, పాలకూర పప్పు,మిక్స్‌డ్ వెజిటేబుల్ కర్రీ, సాంబార్, పెరుగు, టమాట, దోసకాయ చట్నీలు, పాపడాలు ఇదీ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాల్లో కనిపిస్తున్న మెనూ వంటల విషయంలో అంజనీ పుత్ర సంస్థ ఎక్కడా తగ్గడంలేదు.అందుకు తగ్గట్టు భారీగాఏర్పాట్లు చేసారు.చిన్న చిన్న గల్లీల్లో 1500 నుంచి 2000 మందికి భోజనాలు వడ్డించేందుకు ఏర్పాట్లు చేసారు.భక్తులకు కడుపునిండా వడ్డించేందుకు ఘనంగా ఏర్పాటు చేసి వడ్డించారు.. జిల్లా వ్యాప్తంగా అంజనీ పుత్ర గణపతి మండపం గురించి ప్రత్యేకంగా చర్చించుకునేలా వసతులు కల్పిస్తున్నాయి.

# ఒకరు మృతి...

బేజ్జూర్ ఆగష్టు28(ప్రజా జ్యోతి):. బెజ్జూర్ఎలుకపల్లిచెందిన నికాడివసంత్ మృతిచెందారు .ఎస్సై సర్దాజ్ పాషా తెలిపిన వివారాల ప్రకారం. నికాడి వసంత్ 35 సంవత్సరాలు అతిగా మద్యం సేవించి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.ఈ నెల 26న ఇంటినుండి బయలుదేరి ఇంటికి



తిరిగి రాలేదన్నారు. గురువారం ఉదయం ఎలుక పెల్లి గ్రామానికి చెందిన మాండూరి మల్లేష్ పత్తి పంటలో నికాడి వసంత్ శవాన్ని గుర్తించిన ట్లు ఎస్సై తెలిపారు . దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా.అతిగా మద్యం సేవించి, మృతి చెందినట్లు మృతునిభార్య నికాడి కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.

**కనీసం బ్రష్ చేసుకోవడానికి ముఖాలు, కడుక్కోవడానికి నీళ్లు కరవు**

ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రజాజ్యోతి)
నీటి సమస్యను తల్లిదండ్రుల ద్వారా తెలుసుకొని గురువారం జాతీయ మానవ హక్కుల కమిటీ ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ కమిటీ సభ్యులతో కలిసి సిర్పూర్ (యు) మండల మోడల్ పాఠశాలను సందర్శించారు. సిబ్బంది సమక్షంలోనే విద్యార్థులతో వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలను, ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని, విద్యార్థినులు,వర్కర్లు చెబుతున్నారన్నారు. కనీసం బ్రష్ చేసుకోవడానికి ముఖాలు కడుక్కోవడానికి కూడా నీళ్లు లభించని, పరిస్థితి ఉందని వచ్చే వాటర్ ట్యాంకర్ కూడా సకాలంలో అందడం లేదని, విద్యార్థులు వాపోతున్నారు. విషయాన్ని జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లి నీటి శాశ్వతంగా పరిష్కరించే విధంగా జాతీయ మానవ హక్కుల చొరవ తీసుకుంటుందని, విద్యార్థినిలకు భరోసా కల్పించారు.

# రానున్న రోజుల్లో బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది...

**బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.**



. బేజ్జూర్ఆగష్టు28(ప్రజాజ్యోతి):బిఆర్ఎస్ ప్రజలసంక్షేమంకోరేపార్టీ గురువారం బెజ్జూరు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ ప్రజలు తెలంగాణ ఆత్మగౌరవం కోసం పనిచేస్తున్నారని, కెసిఆర్ పాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు.రైతులకుకేసిఆర్ పాలనలోఎంతోమేలుజరిగిందనిఅన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ పాలన గడపగడపకు తీసుకెళ్లాలని సూచించారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో రైతులకు యూరియా కొరత లేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పాలనలో యూరియా కోసం రైతులు పడిగాపులు కావలసిన పరిస్థితి ఉందన్నారు. సిరిపూర్ ఎమ్మెల్యే పాల్వా యిహరీష్ బాబు రోడ్ల గురించి పట్టించుకోవడం లేదన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లో రైతుల అధికార పార్టీ నాయకులు, పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమానికి సిరిపూర్ నియోజకవర్గ కన్వీనర్ రెండు గురి శ్యామ్ రావు, మాజీ ఎంపీపీ బస్సర్కర్ విశ్వనాథ్, సింగిల్ విండో చైర్మన్ హర్షద్ హుస్సేన్ , బిఆర్ఎస్ నాయకులు కొంగ సత్యనారాయణ, సలీం, నవీన్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు బూస సారయ్య, కౌటాల , చింతలమాలపల్లి, దహేగాం, కాగజ్నగర్, పెంచికలపేట మండల అధ్యక్షులు పాల్గొన్నారు..

# బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా ముత్తే సత్తయ్య ఎన్నిక.



లక్షెట్టిపేట, ఆగష్టు 28(ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లా భారతీయ జనతా (బీజేపీ) పార్టీ ఉపాధ్యక్షులుగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ ముత్తే సత్తయ్య ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ప్రకటించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గురువారం తెలిపారు. రాష్ట్రంలోని పలువురికి వివిధ హోదాల్లో బీజేపీ పదవులను ప్రకటించింది. దీనిలో భాగంగా ముఖ్యమైన పలువురు సీనియర్స్, రాజకీయ అనుభవం గల నాయకులను పదవులకు ఎంపిక చేశారు. పార్టీని బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరించే నాయకులను ఎంపిక చేశారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టినందుకు మరింత బాధ్యతతో అందరినీ కలుపుకుని శక్తి వంచన లేకుండా పార్టీ అభివృద్ధికి పాటుపడుతానని ముత్తే సత్తయ్య వెల్లడించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే పట్టం కడతారన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మంచిర్యాల టీఎన్జీవోస్ పర్యావరణ మిత్ర వినాయక మండలి వద్ద ప్లాస్టిక్ బదులు స్టీల్ పల్లాల్లో అన్నదానం



**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల టీఎన్జీవో హౌసింగ్ బోర్డ్ సొసైటీ కాలనీ వినాయక మండలి నిర్వాహకులు పర్యావరణ హితం కోసం వినూత్నంగా ఆలోచించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత నాణ్యమైన స్టీలు పల్లాలలో అన్నదానం చేసి ఆదర్శంగా నిలిచారు. పర్యావరణవేత్త, కార్యనిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ -అరుణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి కుమ్మరి కళాకారులచే రూపొందించిన 6 ఫీట్ల మట్టి వినాయకుని సమర్పించి పర్యావరణ స్ఫూర్తిని చాటారు. కాగా వెన్నం లక్ష్మీనారాయణ కళావతి 150 స్టీల్ పళ్ళాలు, గడియారం శ్రీహరి 100 బహుకరించారు.

# మండలంలోని పలు గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే

**అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**జన్నారం,ఆగస్టు28(ప్రజాజ్యోతి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గోదావరి పరివాహక ప్రాంతాలైన మండలంలోని తిమ్మాపూర్, రాంపూర్, తపాలాపూర్, చింతగూడ గ్రామాలలో గురువారం రోజున ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మండల స్థాయి అధికారులతో కలిసి పర్యటించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరి నది ఉదృతం గా ప్రవహిస్తుండడంతో నదీ పరీవాహక ప్రాంతంలోని నీట మునిగిన పొలాలు,పత్తి చేనులను పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాలకు వరి, జొన్న, పత్తి చేను పూర్తిగా నీట మునిగాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా , పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేలా చూస్తానని తెలిపారు. అలాగే రాంపూర్ ప్రభుత్వ



పాఠశాలలోకి నీరు చేరి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లాగా సమస్య పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను గుర్తించి పంట నష్టం అంచనావేసి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డుపై నీరు నిలవకుండా నాలాలలోని పూడికను తీయాలని, వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో క్లోరినేషన్ చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనోహర్ రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం,ప్యాక్స్ ఛైర్మెన్ అల్లం రవి, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్,సుధాకర్ నాయక్,అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలి

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా వినాయక చవితి వేడుకలు**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ ప్రజలకు ,అధికారులకు సిబ్బందికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన సిపి**



**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమంను నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందని, పోలీసు శాఖ సూచించిన మేరకు ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, యువత పోలీస్ వారి సూచనల ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటున్నారన్నారు. ఇదేరీతిలో నేటి నుంచి నిమజ్జనం రోజు వరకు ప్రతి ఒక్కరు పోలీస్ వారికి సహకరించాలని ఎటువంటి ఆటంకాలు లేకుండా నవరాత్రులు, నిమజ్జన శోభయాత్ర నిర్వహించుకోవాలని ప్రజలకు సీపీ తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో గోదావరిఖని ఎసిపి ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, శేఖర్,మల్లేశం, సిసి హరీష్, ఆర్ఎస్ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక వైపు భారీ వర్షాలు, మరోవైపు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం తో మంచిర్యాల లో ఉధృతంగా మారి ప్రవహిస్తున్న గోదావరి నది

**గోదావరి నది తీరంలో వరద ఉధృతితో ప్రమాదం లో పడిన సమీపంలో ఉన్న మాతా శిశు**



**ఆసుపత్రి సమీపంలోని శివాలయం వద్దకు వచ్చి చేరుతున్న నీరు**

**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

ఒక వైపు భారీ వర్షాలు, మరో వైపు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం తో మంచిర్యాల గోదావరి నది గురువారం విశ్వ రూపం దాల్చి ఉదృతంగా మారి ఉప్పొంగుతోంది . సమీపంలోని శివాలయం వద్ద మెట్లదాకా నీరు చేరుతోంది . అలాగే గోదావరి నది ఒడ్డు దాటి వచ్చి చేరుతున్న నీరు క్రమ క్రమంగా పెరుతోంది .ముఖ్యంగా ఈ వరద ఉధృతితో గోదావరి నది తీరంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి ప్రమాదం లో పడింది . ఈ వరద ఉధృతితో దృష్ట్యా ఇక్కడి రోగులను ఇతర ప్రాంతాలకు యుద్ధ ప్రాతిపదికన తరలిస్తున్నారు . అలాగే నది తీరం లోఉన్న ప్రాంత ప్రజలకు రక్షణ చర్యలు చేపట్టారు . గోదావరి నది తీరం వెంట భారిగా వచ్చి నీరు చేరుతుండం తో నది ఒడ్డు వరకు ఎవరు వెళ్ళకుండా పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేశారు . అయిన ఉప్పొంగుతున్న నదిని చూడటానికి స్థానిక ప్రజలు తరలి వస్తున్నారు . జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కూడా జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో వరద ఉధృతిని , మాత శిశు ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి లతో కలిసి గర్భిణులు, పిల్లల సంరక్షణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. పైన కురిసిన వర్షాల కారణంగా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు నుండి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి ఇన్ ఫ్లో పెరిగింద ఈ ఆసుపత్రి వద్దకు కూడా నేరు చేరుతోంది. ఈ నేపథ్యంలో నదీ తీరం సమీపంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి నుంఛి త్వరితగంతంగా అందులో ఉన్న గర్భిణుల మహిళలను. బాలింతలని . పిల్లలను ముందస్తు జాగ్రత్త చర్యగా ఇతర ప్రాంతాలకు పదుల సంఖ్యలో 108 ఇతర అంబు లెన్స్ లను ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించదానికి తరలించారు . అలాగే ఆర్ టి సి బస్సులను కూడా ఏర్పాటు చేసి సిద్దంగా ఉంచారు . మాతా శిశు ఆసుపత్రి వద్ద గురువారం నాటి దృశ్యం జన సంద్రంగా కనబడిందని చెప్పవచ్చు . గర్భిణుల మహిళలు, బాలింతలు . పిల్లల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకున్నాము











౨ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్

వరద ఉధృతితో గోదావరి నది తీరంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి ప్రమాదం లో పడినందున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ మాతా శిశు ఆసుపత్రి వద్ద ఉండి ఆసుపత్రి వైద్య బృందం తో కలసి వారికి తగు సూచనలు , సలహాలు ఇస్తూ కనిపించారు . అయన ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈరోజు ఈ ఆసుపత్రి లో ఉన్న గర్భిణులగా మహిళలు, బాలింతలు . పిల్లల సంరక్షణ కోసం అన్ని చర్యలు తీసుకున్నామన్నారు . వీరిని తమ వైద్య సిబ్బంది ఒక ప్రణాళిక ప్రకారం క్రమ బద్దంగా ఇతర ఆసుపత్రులకు తరలించి అక్కడ కూడా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తామని తెలిపారు . మంచిర్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రీ తో పాటు చెన్నూర్ ,బెల్లంపల్లి లక్షెట్టి పేట లలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రులకు కూడా తరలించి వైద్య సేవలు అందించడానికి అన్ని ఏర్పార్లు చేశామని తెలిపారు , అవసరం అయితే ప్రైవేట్ లోని ఇతర ఆసుపత్రులకు కూడా తరలించడం జరుగుతుందని, ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణులను తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు , ఎవరు కంగారు పడ వలసిన అవసరం లేదని అన్నారు .

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పెంపొందించాలి

**మంచిర్యాల ప్రతినిధి ఆగస్టు 28 ప్రజా జ్యోతి:**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, నాణ్యత సమన్వయకర్తలతో కలిసి మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులతో ప్రాథమిక,మాధ్యమిక,ఉన్నత విద్య పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పాటించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరి గోడలు ఇతర పూర్తి సదుపాయాలు కల్పించాలని, ప్రతి విద్యార్థికి సరైన విద్యా వసతులు ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అవసరమైన క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు అందించిన డైరీలో రోజువారీగా వివరాలతో నవీకరించాలని తెలిపారు. విద్యార్థుల ప్రగతి, ప్రతిభ ఆధారంగా పాఠశాలల పని తీరు అంచనా వేయవచ్చని తెలిపారు. మండల విద్యాధికారులు వారి పరిధిలోని పాఠశాలలను సందర్శించాలని, విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, పాఠశాల వ్యవస్థల నిర్వహణ అంశాలను పర్యవేక్షించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి నూతన విధానాలు, ప్రత్యేక పథకాలు అమలు చేయడం ద్వారా అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు. వచ్చే కొద్ది నెలలలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చదువు పట్ల మెరుగైన ఫలితాలు సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా సమీక్షించారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# వాంకిడిలో పెట్రేగి పోతున్న ఇసుక బకాసురులు

## అధికారుల కనుసన్నల్లోనే నా అనే అనుమానాలు లేకపోలేదు

**ఆసిఫాబాద్ క్రైం ప్రతినిధి ఆగస్టు 28 ప్రజాజ్యోతి**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా, వాంకిడి మండలం కేంద్రంలో ఇసుక బకాసురులు పేట్రేగి పోతున్నారని, మండలంలో ఆరోపణలు గుప్పు మంటున్నాయి. రాత్రి పగలు ఆదివారం అని తేడాలు లేకుండా విచ్చలవిడిగా ట్రాక్టర్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి తెలంగాణ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ ఉన్నపటికి ఇందిరమ్మ లబ్ధిదారులకు 2500 నుంచి 3000 అధిక ధరలకు విక్రయలు చేస్తున్నారు అని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు గుత్తేదారులు నిరుపేదలను ఆసరగా చేసుకుని ఇసుక బకారులు తయారయి పోయారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయుబ్, ఇస్మాయిల్ అను వ్యక్తులు విచ్చలవిడిగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని మండలంలో ఆరోపణలు లేకపోలేదు. ఏంటని అడిగితే తను ఓ పత్రిక ఉర్దూ పేపర్ ఏదో విలేకరి సమాధానం ఇచ్చినట్లు సమాచారం తెలుస్తోంది. పైగా నా ఇసుక ట్రాక్టర్ల ఫోటోలు తీస్తారని పలువురు పాత్రికేయులని బెదిరింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. మండల స్థాయి అధికారులంతా తన ఆధీనంలో ఉంటారని ఇసుక బకారులు పెట్రేగి పోతున్నట్లు తెలుస్తుంది. ఇదంతా తతంగం తహశీల్దార్ కు తెలిసే సాగుతోందని మండలంలోని పలు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు మండలంలో కొనసాగుతున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని తగిన విచారణలు చేయాల్సిన ప్రభుత్వ సొమ్ముని ప్రజలకె అక్రమంగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నా..ఈ దందా పై చర్యలు తెగిసుకోవాల్సింది. ఎంతైనా ఉందని మండల ప్రజల్లో ఉందని అనిపిస్తుంది. ఆదివారం సైతం ప్రతిరోజూ తహశీల్దార్ కార్యాలయం ముందు నుంచే ఈ ఇసుక ట్రాక్టర్లు అతివేగంగా సన్నపు ఇసుకపై ఏమి కప్పకుండా వేగంగా నడుపుతున్నా పట్టించుకునే నాధులు లేకపోయారని





మండల ప్రజలు వాపోతున్నారు. దీని వలన వెనకాలే చిన్నపిల్లలతో ఫ్యామిలీలు ద్విచక్ర వాహనంపై పోతుంటే ఆ ట్రాక్టర్లపై ఉన్న సన్నపు ఇసుక తాకిడికి కంట్లోకి వచ్చి ఆసుపత్రుల పాలు అవుతున్నామని మండల ప్రజలు తెలిపారు. ఇంతా లా ..నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా అధికారులకు తెలియకుండా ఇది జరుగుతుందా. అని పలు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై మరిన్ని వివరాలు మరో సంచికలో.

# మంచిర్యాల లో ప్రముఖ సిద్ధాంతులతో హిందూ ఉత్సవ సమితి సమావేశం



**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల విశ్వనాథ ఆలయంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లాలో గల ప్రముఖ సిద్ధాంతులతోని సమావేశం ఏర్పాటు చేశారు . మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా జరిగే గణనాధుల నిమజ్జనం కార్యక్రమము సెప్టెంబర్ 6 న అనగా శనివారం అనంతపద్మనాభ చతుర్థి రోజున మాత్రమే నిమజ్జనం చేయాలని హిందూ ఉత్సవ సమితి నిర్ణయించడం జరిగిందని హిందూ ఉత్సవ సమితి కమిటి సభ్యులు తెలిపారు . మంచిర్యాల అస్తానా సిద్ధాంతి దామోదర్ శర్మ, నరహరి శర్మ, విశ్వేశ్వర్ శర్మ, వేదం రాధాకృష్ణ ల సమక్షంలో ఈ నిర్ణయం తెసుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో అధ్యక్షులు హిందూ ఉత్సవ సమితి డాక్టర్ . రాజ్ కిరణ్ , ప్రధాన కార్యదర్శి కర్ణకంటి రవీందర్ కోశాధికారి ముస్త్యాల కృష్ణ ఫైర్ అఫెసుర్ సత్యనారాయణ , ,ఉపాధ్యక్షులు పూదరి ప్రభాకర్, బోని హరికృష్ణ,శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, బద్రీనారాయణ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత - దేవేందర్..

**మందమర్రి , ఆగష్టు 28 ( ప్రజాజ్యోతి):**

సింగరేణి సంస్థలో రోజు రోజుకు పెరుగుతున్న మహిళా ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం సకల సౌకర్యాలు కలిపిస్తుందని జనరల్ మేనేజర్ దేవేందర్ అన్నారు. గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో క్రెచ్ (శిశు సదనము) మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాల పార్కింగ్ షెడ్ ను జి. దేవేందర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ సంస్థలో మహిళా ఉద్యోగులు రోజు రోజుకు పెరుగుతున్న తరుణంలో వారి సౌకర్యర్థం శిశు సదానమును నూతనంగా జి.ఎం కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సదానంలో ఆరు ఏళ్ల లోపు పిల్లలను, కేర్ టేకర్ దగ్గర ఉండి చూసుకుంటారని, మంచి వాతావరణం, ఆట బొమ్మలు, బెడ్స్, మరియు విలాసవంతంగా గదులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా




ఉద్యోగులు ద్విచక్ర వాహనాలను నిలుపుకోవడానికి షెడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం కార్యాలయంలోని మహిళా ఉద్యోగుల మాట్లాడుతూ శిశు సదానము ఏర్పాటు చేయడం వల్ల తమకు పని ఒత్తడి తగ్గుతుందని తము ఇంకా రెట్టింపు ఉత్సాహంతో పని చేయగలుగుతాము అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టూ. జిఎం విజయప్రసాద్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ బి.సుదర్శనం, సి.ఎం.ఓ.ఏ.ఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, సివిల్ డిపార్ట్మెంట్ అధికారి రాము, డి.జి.ఎం ప్రసాద్, గుర్తింపు సంఘ%శీ% నాయకులు, జి.ఎం ఆఫీస్ అధికారులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# మంచిర్యాల లో వరద ప్రభావిత ప్రజలకు పునరావాసం, భోజన సౌకర్యం కల్పించాలి

**బీజేపీ గర్మిళ్ళ జోన్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్**



**మంచిర్యాల, 28, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

మంచిర్యాల లో వరద ప్రభావిత ప్రజలకు పునరావాసం, భోజన సౌకర్యం కల్పించాలని బీజేపీ గర్మిళ్ళ జోన్ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్ మంచిర్యాల ఎం ఆర్ ఓ . రహతుల్లా హుస్సేన్ ను గురువారం కోరారు . ఎగువ కురుస్తున్న భారీ వర్షాలతో శ్రీరాం సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తడం తో మంచిర్యాల గోదావరి ,రాళ్ళ వాగు వరద నీరుతో మంచిర్యాల పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ ఇండ్లలోకి వరద నీరు చేరడంతో అక్కడి ప్రజలకు అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు జోగుల శ్రీదేవి , బింగి ప్రవీణ్ లు వార్డుల్లో సందర్శించి ప్రజల్ని అప్రమత్తం చేసి ఇండ్లు ఖాళీ చేయాలని సూచించారు . ఇండ్లు ఖాళీ చేసి పునరావాస కేంద్రాల్లోకి వెల్ల డానికి తమకు చేతనైన సహకారం అందించినట్లు అమిరిశెట్టి రాజ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు .

# గ్రామీణ రహదారుల దుస్థితి, యూరియా కొరత,స్థానిక సమస్యల పై

**సిర్పూర్ టౌన్: ఆగస్టు 28. ప్రజా జ్యోతి న్యూస్:**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని బెజ్జూర్ మం డల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్షద్ హుస్సేన్ ఆధ్వర్యంలోభారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేసిన తరుణంలో కార్య క్రమానికిబిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సీనియర్ నేతలు, స్థానిక కార్యకర్తలు లతో కలిసి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ! సిర్పూర్ నియోజకవర్గం లో ప్రజల సమస్యలు, ముఖ్యంగా రైతులకు యూరియా కొరత విపరీతంగా ఉందని అన్నారు. విద్యార్థుల ఫీ రియంబర్స్మెంట్ ఇప్పటికి ఇవ్వకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీకి విద్యా భివృద్ధి కోసం కోట్లు నిధు లు మంజూరు చేస్తానని అనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అదే విధంగా గ్రామీణ రహదా రుల దుస్థితి ఆగమ గోచా ర్యంగా దాపురించిందని అన్నారు. కాంగ్రెస్ బిజెపి మాత్రం ప్రజల సమస్య లను పట్టించుకున్న దాఖ లలు లేవని అన్నారు. ఆంధ్ర ప్రాంతానికి కాంట్రాక్టులు అప్పగించి తెలంగాణ వన రులను దోచుకుంటున్నార ని దుయ్యబట్టారు.